క్లుప్తంగా

కోదాడ పట్టణ సీఐగా శివశంకర్ బాధ్యతల స్వీకరణ


సీఐ శివశంకర్

కోదాడరూరల్ : కోదాడ పట్టణ సీఐగా కె.శివశంకర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నల్లగొండ పీసీఆర్ నుంచి ఆయన కోదాడకు బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న టి.రాము హైదరాబాద్ సిటీ కమిషనరేట్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా సీఐ శివశంకర్ మాట్లాడుతూ.. పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు పని చేస్తానని అన్నారు. గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకుంటానని తెలిపారు.

17న వేలం పాట

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో గల శ్రీఆంజనేయస్వామి దేవాలయంలో 2025–2056 సంవత్సరానికి గాను ఏడాది పాటు కొబ్బరికాయలు విక్రయించుకునేందుకు గాను ఈనెల 17వ తేదీన వేలంపాట నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ చలపతి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

స్వేరోస్ నడిగూడెం మండల అధ్యక్షుడిగా నాగార్జున

నడిగూడెం : మండల కేంద్రంలో బుధవారం స్వేరోస్ నాయకుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆ సంఘం మండల అధ్యక్షుడిగా నడిగూడెంకు చెందిన గంటెపంగు నాగార్జునను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగార్జునకు జిల్లా ప్రధాన కార్యదర్శి చెడపంగు నాగార్జున నియామక పత్రం అందజేసి మాట్లాడారు. ఈ నెల 15 నుంచి వచ్చే నెల 14 వరకు నిర్వహించనున్న జై భీమ్ దీక్షను విజయవంతం చేయాలని కోరారు. స్వేరోస్ నాయకులు పందిటి క్రాంతికుమార్, గంటెపంగు నాగరాజు, ప్రమోద్, ఆకాశ్, అశోక్ పాల్గొన్నారు.

మోతె మండల అధ్యక్షుడిగా దుర్గారావు

మోతె : స్వేరోస్ మోతె మండల అధ్యక్షుడిగా అన్నారిగూడెం గ్రామానికి చెందిన దున్నపోతుల దుర్గారావు ఎన్నికయ్యారు. బుధవారం మండల కేంద్రంలో జరిగిన స్వేరోస్ మండల కార్యకర్తల సమావేశంలో జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఈ నెల 15 నుంచి ఏప్రిల్ 15 వరకు జరిగే జై భీమ్ పోస్టర్లు ఆవిష్కరించారు. స్వేరోస్ నాయకులు పల్లెల లక్ష్మణ్, ఎల్ఎస్ రాజు, శివకృష్ణ, ప్రభాకర్, తరుణ్, ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

ఆటోల్లో పరిమితికి మించి కూలీలను తరలిస్తే చర్యలు


ఆటో డ్రైవర్లు, కూలీలకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మునగాల : ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులు, కూలీలను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఏఎస్ఐ కల్లు శ్రీనివాసరెడ్డి, ప్రొబెషనరీ ఎస్ఐ గోపాల్‌రెడ్డి హెచ్చరించారు. పరిమితికి మించి కూలీలను తరలిస్తున్న ఐదు ఆటోలను బుధవారం మండల కేంద్రంలో పట్టుకొని స్టేషన్‌కు తరలించి జరిమానా విధించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్స్, అన్ని ధ్రువపత్రాలు, పొల్యూషన్ క్లియరెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని అన్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శివ కోటేశ్వరరావు, రవి పాల్గొన్నారు.

పాఠశాలకు డిజిటల్ బోర్డు అందజేత


సన్మానం పొందిన నర్సిరెడ్డి, తదితరులు

పాలకవీడు : మండల పరిధిలోని యల్లాపురం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలకు అదే గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త తీగల నర్సిరెడ్డి రూ.1,50,000 విలువ గల డిజిటల్ బోర్డును అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం ఎంఈఓ కాటయ్య, దాత నర్సిరెడ్డితో కలిసి డిజిటల్ తరగతులు ప్రారంభించారు. అనంతరం ఉపాధ్యాయులు, గ్రామస్తులు నర్సిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఈసుఫ్, ధర్మ, వెంకట్‌రెడ్డి, గ్రామస్తులు సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రామిరెడ్డి మృతి తీరని లోటు

మునగాల : మండలంలోని నారాయణగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు పల్లె రామిరెడ్డి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొలిశెట్టి బుచ్చిపాపయ్య, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కొప్పుల జైపాల్ రెడ్డి అన్నారు. నారాయణగూడెంలోని నివాసంలో నిర్వహించిన పల్లె రామిరెడ్డి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు కాసర్ల కోటేశ్వరరావు, నల్లపాటి శ్రీనివాస్, ఎలక నరేందర్‌రెడ్డి, ఉప్పుల జానకిరెడ్డి, కాలె సామియేలు, వేనేపల్లి వీరబాబు, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తక్కెళ్లపాటి సాయి, గ్రామశాఖ అధ్యక్షుడు సారెడ్డి నరేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శిథిలావస్థలో భవనం

- ఒకే భవనంలో పల్లె దవాఖానా, యునానీ వైద్య సేవలు
- నూతన భవనం నిర్మించాలని సిబ్బంది, గ్రామస్తుల వేడుకోలు


శిథిలావస్థకు చేరిన ఆరోగ్య ఉప కేంద్రం భవనం

మఠంపల్లి : మండలంలోని పెదవీడు గ్రామ పంచాయతీ పరిధిలో గల చింతలమ్మగూడెంలో దశాబ్దాల కాలం క్రితం నిర్మించిన ఆరోగ్య ఉప కేంద్రం భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో ఎప్పుడు కూలుతుందోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. 1980కి పూర్వమే పెదవీడు మేజర్ గ్రామ పంచాయతీగా ఏర్పడింది. ఆ గ్రామ పరిధిలో సుమారు 14 గిరిజన తండాలు ఉన్నాయి. దీంతో నాడు ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు చింతలమ్మగూడెంలో ఆరోగ్య ఉప కేంద్రం ఏర్పాటు చేశారు. కాలక్రమేనా ప్రభుత్వం అందులోనే యునానీ వైద్యశాలను కూడా ఏర్పాటు చేసింది. అయితే కొంతకాలం వైద్యులు ప్రజలకు యునానీ వైద్యం బాగానే అందించారు. కానీ ప్రస్తుతం యునానీ వైద్యశాలకు రెగ్యులర్ వైద్యుడు లేరు. కేవలం కాపౌండర్, అటెండర్ మాత్రమే విధులు నిర్వహిస్తూ రోగులకు యునానీ మందులు అందిస్తున్నారు. ప్రభుత్వం స్పందించి రెగ్యులర్ డాక్టర్‌ను నియమించి మెరుగైన వైద్య సేవలు అందించాలని స్థానికులు కోరుతున్నారు. కాలక్రమైనా ఆరోగ్య ఉప కేంద్రాన్ని కూడా పల్లె దవాఖానాగా మార్చి వైద్య సిబ్బందిని నియమించారు. రెండు వైద్యశాలలను శిథిలమైన ఈ భవనంలోనే నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నూతన భవనం నిర్మించాలని, స్థానిక జనాభాకు అనుగుణంగా వైద్యులను, సిబ్బందిని నియమించాలని ప్రజలు కోరుతున్నారు.

నూతన భవనం నిర్మించాలి

ఆరోగ్య ఉప కేంద్రాన్ని పల్లె దవాఖానాగా మార్చారు. కానీ శిథిలావస్థకు చేరిన ఉప కేంద్రం భవనానికి మరమ్మతులు మాత్రం చేపట్టలేదు. దీంతో గ్రామస్తులు భయాందోళన చెందుతున్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేసి నూతన భవనం నిర్మించాలి.

– సాముల వెంకటేశ్వరరెడ్డి, చింతలమ్మగూడెం

డాక్టర్‌ను నియమించాలి

చింతలమ్మగూడెంలోని పల్లె దవాఖానాలోనే యునానీ వైద్యశాల నడుస్తోంది. వైద్యశాలకు డాక్టర్ లేరు. ప్రస్తుతం కాంపౌడర్, అటెండర్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. రెగ్యులర్ డాక్టర్‌ను నియమించాలి. శిథిలావస్థకు చేరిన సబ్ సెంటర్‌కు నిధులు మంజూరు చేసి నూతన భవనం నిర్మించాలి.

– ఎంఎం యాదవ్, పెదవీడు

మహిళల సమస్యల పరిష్కారానికి ఉద్యమం


చౌటపల్లిలో మాట్లాడుతున్న ఐద్వా జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర

మఠంపల్లి : మహిళల సమస్యల పరిష్కారానికి ఉద్యమించడమే ఐద్వా కర్తవ్యమని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా అధ్యక్షురాలు తంగెళ్ల వెంకటచంద్ర అన్నారు. బుధవారం మండలంలోని చౌటపల్లిలో ఐద్వా ఫౌండేషన్‌డే సందర్భంగా నిర్వహించిన మహాసభలో స్థానిక సీనియర్ నాయకురాలు శాగంరెడ్డి సీతమ్మ ఐద్వా జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వెంకటచంద్ర మాట్లాడుతూ.. ఐద్వా సమాజంలో అణచివేతలకు వ్యతిరేకంగా పనిచేస్తుందన్నారు. మహిళలపై దాడులు, బాల్యవివాహాలను మహిళలు సంఘటితంగా ఎదుర్కోవాలన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి త్రివేణి, గోవిందమ్మ, శిరీష, పద్మ, లక్ష్మి పాల్గొన్నారు.

సీనియర్ మహిళా నాయకులకు సన్మానం

మఠంపల్లిలో ఐద్వా ఫౌండేషన్‌డే ను పురస్కరించుకుని బుధవారం ఆ సంఘం సీనియర్ నాయకురాళ్లు బండారు లక్ష్మి, కొత్త లక్ష్మి, తదితరులను ఘనంగా సన్మానించారు. సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తంగెళ్ల వెంకటచంద్ర, త్రివేణి, సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, మండల కార్యదర్శి మాలోతు బాలునాయక్, ఎస్ఎఫ్ఐ నాయకుడు రాజు, ఎస్.లక్ష్మి, సుశీల, పద్మ, లక్ష్మి,తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సహకారంతో రోడ్లకు మహర్దశ


సీసీరోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న నాయకులు

మఠంపల్లి : మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మఠంపల్లి మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలో రోడ్లకు మహర్దశ పట్టిందని కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు ఆదూరి కిషోర్‌రెడ్డి అన్నారు. మంత్రి ఉత్తమ్ సహకారంతో మంజూరైన రూ.25 లక్షలతో బుధవారం మఠంపల్లిలోని పలు విధుల్లో చేపట్టిన సీసీ రోడ్ల నిర్మాణ పనులకు మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులతో కలిసి శంకుస్థాపన చేసి మాట్లాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గాదె లూర్థుమారెడ్డి, కొత్తపల్లి కృపానందం, కర్నె వెంకటేశ్వర్లు దైదా రాయలు, కంటు లక్ష్మయ్య, వల్లపుదాసు మహేష్‌గౌడ్, శౌరి, నర్సయ్య, ఆనంద్ రెడ్డి, బాలరెడ్డి, వీరబాబు, హుస్సేన్, కృష్ణ, నాగేశ్వర రావు, సత్యనారాయణ, సుబ్బారావు, పుల్లయ్యశాస్త్రి, రవి, కోటయ్య, గురువయ్య పాల్గొన్నారు.

కోదాడలో ప్రతి గురువారం సంత

కోదాడ : కోదాడ మార్కెట్, సంతకు పూర్వవైభవం తీసుకురావడానికి కోదాడ మార్కెట్ పాలకవర్గం శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని మార్కెట్ చైర్మన్ ఏపూరి తిరుపతమ్మ సుధీర్ అన్నారు. బుధవారం కోదాడ మార్కెట్ కార్యాలయంలో జరిగిన కమిటీ సమావేశంలో ఆమె మాట్లాడారు. గతంలో శని, ఆదివారం మాత్రమే గొర్రెలు, మేకల సంత జరిగేదని ఇక నుంచి ప్రతి గురువారం కూడా సంత నిర్వహించడానికి మార్కెట్ పాలకవర్గం నిర్ణయించిందని ఆమె తెలిపారు. మార్కెట్ అభివృద్ధి కోసం పాలకవర్గం పలు మార్కెట్లను, సంతలను పరిశీలించిందని తెలిపారు. రైతులు, అమ్మకం, కొనుగోలుదారులు సంతను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ఎస్‌కె. బషీర్, కార్యదర్శి రాహుల్, డైరెక్టర్లు వీరబాబు, సూర్య, వెంకటరెడ్డి, శ్రీను, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, అమర్‌సింగ్, మణెమ్మ, అభిరామ్, నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అగ్గితెగులు నివారణకు చర్యలు చేపట్టాలి

- జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి


అల్వాలపురంలో వరి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి

కోదాడరూరల్ : వరిలో ప్రస్తుతం విజృంభిస్తున్న అగ్గితెగులు నివారణకు రైతులు తగు చర్యలు చేపట్టాలని జిల్లా వ్యవసాయాధికారి శ్రీధర్‌రెడ్డి సూచించారు. బుధవారం కోదాడ మండలంలోని అల్వాలపురంలో వరి పంటలను ఆయన పరిశీలించి మాట్లాడారు. రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గి చలి పెరగడంతో అగ్గితెగులు వృద్ధి ఎక్కువవుతుందని తెలిపారు. అదేవిధంగా సుడిదోమ, కంపునల్లి తెగులు కూడా పంటకు సోకుతుందని అన్నారు. వాటి నివారణకు అధికారుల సూచనలు పాటిస్తూ తగిన మందులు మోతాదు మేరకు పిచికారీ చేయాలన్నారు. ఆయన వెంట ఏడీఏ యల్లయ్య, ఏఓ రజిని, ఏఈఓ నగేష్, రైతులు హరికృష్ణ, ఆదినారాయణ, శంకర్‌బాబు ఉన్నారు.

రుణమాఫీ నగదు ఇవ్వాలని ధర్నా


తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట ధర్నా చేస్తున్న సీపీఐ నాయకులు

గరిడేపల్లి : ప్రభుత్వం నాలుగో విడత రుణమాఫీ నగదు విడుదల చేసి నెలలు గడుస్తున్నా తెలంగాణ గ్రామీణ బ్యాంకు అధికారులు రైతులకు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సరికాదని, రైతుల ఖాతాల్లో జమ అయిన రుణమాఫీ పైసలను వారికి ఇవ్వాలని సీపీఐ మండల కార్యదర్శి పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. బుధవారం గరిడేపల్లి మండల కేంద్రంలోని తెలంగాణ గ్రామీణ బ్యాంకు ఎదుట సీపీఐ మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా చేశారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యుడు త్రిపురం సుధాకర్‌రెడ్డి, సీపీఐ మండల కార్యవర్గ సభ్యుడు కడియాల అప్పయ్య, యడ్ల అంజిరెడ్డి, కుందూరు వెంకటరెడ్డి, ప్రతాని సైదులు, పోకల ఆంజనేయులు, షేక్ నబిసాహెబ్, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు


పూజలో పాల్గొన్న ఆలయ చైర్మన్ దంపతులు, తదితరులు

కోదాడరూరల్ : మండలంలోని తొగర్రాయిలో గల రుక్మిణీ సత్యభామ గోదాదేవి సమేత శ్రీసంతాన వేణుగోపాలస్వామి వార్షిక కల్యాణ బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. బుధవారం ఆలయంలో సుప్రభాతసేవ, దివ్యప్రబంధ పారాయణం, నమ్మాల్వార్ పరమపదోత్సవం, గుడిసేవ తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం రాత్రి వివేకానంద యువజన సంఘం ఆధ్వర్యంలో గ్రూప్ డ్యాన్స్ పోటీలు నిర్వహించనున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అమరనాయిని వెంకటేశ్వరరావు సంధ్య దంపతులు, పాలక వర్గ సభ్యులు ఉన్నారు.

ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలి


కోదాడలో రిలే నిరాహారదీక్ష చేస్తున్న ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ నాయకులు

కోదాడరూరల్ : ఎస్సీ వర్గీకరణ చట్టం రూపం దాల్చేంత వరకు తెలంగాణలో గ్రూప్–1, 2, 3 ఉద్యోగ నియామకాలను నిలిపివేయాలని ఎంఎస్పీ జిల్లా అధికార ప్రతినిధి ఏపూరి రాజు మాదిగ డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ సెంటర్‌లో చేపట్టిన రిలే నిరాహార దీక్షలో ఆయన మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకణ చేస్తామని చెబుతూనే మరో వైపు ఉద్యోగ ఫలితాలను విడుదల చేస్తూ మాదిగ, మాదిగ ఉపకులాలను మోసం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో యలమర్తి రాము, కొండపల్లి ఆంజనేయులు, శ్రీనివాస్, సత్యరాజు, చిన్న వెంకట్రావు, అంజయ్య తదితరులు ఉన్నారు.

హుజూర్‌నగర్‌లో..

హుజూర్‌నగర్ : ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే వరకు పోటీ పరీక్ష ఫలితాలను నిలిపివేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు అన్నారు. బుధవారం పట్టణంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు సీహెచ్.నాగయ్య, జి.వెంకటేశ్వర్లు, ఎం.శరత్ బాబు, ఎం.వెంకటేశ్వర్లు, ఆర్.వెంకటేశ్వర్లు, జి.బాబు, ఎం.నాగరాజు, ఎస్.రవీంద్ర, పి.క్రాంతి, రాజేష్, గురవయ్య, సాయి, తదితరులు పాల్గొన్నారు.

ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం చెల్లించాలి


మునగాల : రేపాలలో ఎండిపోయిన వరి పొలాన్ని పరిశీలిస్తున్న సీపీఎం నాయకులు

మునగాల : సాగునీరు అందక వరి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేల నష్టపరిహారం అందించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు షేక్ సైదా కోరారు. మండలంలోని రేపాలలో ఎండిపోయిన వరి పొలాలను సీపీఎం పోరుబాటలో భాగంగా బుధవారం సీపీఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సైదా మాట్లాడుతూ.. శ్రీరామ్‌సాగర్ ప్రాజెక్ట్ ద్వారా వ్యవసాయానికి సాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని, ఫలితంగా వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగుచేసిన పైరు చేతికందే దశలో ఎండిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సొంపంగు జానయ్య, మండల కమిటీ సభ్యుడు పేర్ల వెంకన్న, పార్టీ మండల కమిటీ సభ్యుడు తుమ్మ సతీష్, పార్టీ శాఖా కార్యదర్శులు ఎర్రవ వెంకటేశ్వర్లు, గుండు వీరయ్య, గంట వెంకటేశ్వర్లు, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల వద్ద వసతులు కల్పించాలి

నడిగూడెం : మండల వ్యాప్తంగా జరుగుతున్న ఉపాధి పనుల వద్ద మౌలిక వసతులు కల్పించాలని సీపీఎం మండల కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీపీఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మండలంలోని చెన్నకేశ్వాపురంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె.మస్తాన్, పప్పుల విజయ్‌కుమార్, మొక్క జీడయ్య, ప్రశాంత్, శ్రీను, వీరయ్య, నాగయ్య, గాంధీ పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

మేళ్లచెరువు : కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి వట్టెపు సైదులు డిమాండ్‌చేశారు. పోరుబాట కార్యక్రమంలో భాగంగా బుధవారం మేళ్లచెరువు మండలంలోని పలు గ్రామాల్లో ఆయన పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకొని మాట్లాడారు. సందర మాశేశ్వరరెడ్డి, గుండు సైదులు, బి.సైదులు, అశోక్, ఆదినారాయణ, సునిత, పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రణయ్ హత్య కేసు తీర్పుతో కనువిప్పు కలగాలి

మునగాల : ప్రణయ్ హత్య కేసు తీర్పుతో కుల దురహంకారంతో ఇలా నేరాలకు పాల్పడే వారికి కనువిప్పు కలగాలని కులవివక్ష వ్యతిరేక పోరాట సమితి (కేవీపీఎస్) జిల్లా కార్యదర్శి కోట గోపి అన్నారు. బుధవారం మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మరో కులదురహంకార హత్య జరుగకుండా చూడాలని అధికారులను కోరారు. గ్రామాల్లో కుల వివక్ష, అంటరానితనంపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ సమావేశంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిగామ సైదులు, నర్సయ్య, సూర్యతేజ పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ


నేరేడుచర్ల : పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

హుజూర్‌నగర్ : పట్టణంలోని ఎస్ఎస్‌పీ క్యాంపు ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు బుధవారం గంజి చంద్రమౌళి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గంజి శివ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎంలు బీరెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్.భూపాల్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు అజీజ్ పాషా, జె.మల్లయ్య, ఎం.సుబ్బారావు, కె.వెంకటేశ్వర్లు, బి.గోవిందరావు, ఎం.సత్యనారాయణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నడిగూడెం : మండలంలోని సిరిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు బుధవారం అదే గ్రామానికి చెందిన చివలూరి శ్రీనివాసాచార్యులు జ్ఞాపకార్థం ఆయన అల్లుడు చక్రధరాచార్యులు, ఉదయశ్రీ పరీక్ష ప్యాడ్లు, పెన్నులు అందజేశారు. పదవ తరగతి ఫలితాల్లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ఇస్తామని ప్రకటించారు. కార్యక్రమంలో చివలూరి రామకృష్ణ పాల్గొన్నారు.

నేరేడుచర్ల : జాతీయ అవార్డు గ్రహీత ముడుంబై రామానుజాచార్యులు జ్ఞాపకార్థం ఆయన సతీమణి మంగతాయారు అందజేసిన రూ.10 వేలతో పట్టణంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు బుధవారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పరీక్ష సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు, మామిళ్ల శ్రీనివాస్‌రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు జిలకర రామస్వామి, చల్లా ప్రభాకర్‌రెడ్డి, పూర్ణచంద్రారెడ్డి, చిత్రం విశ్వనాథం, నాగార్జున, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డిజిటల్ లావాదేవీలపై అవగాహన


గరిడేపల్లి : సర్వారంలో మాట్లాడుతున్న బ్యాంక్ మేనేజర్ మల్లికార్జునరావు

గరిడేపల్లి : డిజిటల్ లావాదేవీలపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ గరిడేపల్లి బ్రాంచ్ మేనేజర్ మల్లికార్జునరావు అన్నారు. బుధవారం మండలంలోని సర్వారం గ్రామంలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ ఆధ్వర్యంలో ప్రజలకు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించి మాట్లాడారు. కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రాజశేఖర్, నోడల్ అధికారి జగదీష్, రామాంజనేయులు పాల్గొన్నారు.

తెలియని లింకులను ఓపెన్ చేయవద్దు

నేరేడుచర్ల : ఆఫర్ల పేరుతో ఆన్‌లైన్‌లో వచ్చే తెలియని లింకులను ఓపెన్ చేసి మోసపోవద్దని ఎఫ్ఎల్‌సీ జగదీష్, రాజశేఖర్‌రెడ్డి అన్నారు. బుధవారం నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో తెలంగాణ గ్రామీణ బ్యాంకు శాఖ ఆధ్వర్యంలో డిజిటల్ లావాదేవీలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అపరిచితులు పంపే ఎస్ఎంఎస్, మెయిల్స్ వెంటనే డిలిట్ చేయాలన్నారు. కార్యక్రమంలో నేరేడుచర్ల తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ సిద్ధార్థ, ఫీల్డ్ ఆఫీసర్ శంకర్, ఆఫీస్ అసిస్టెంట్ సైదులు, స్థానికులు పాల్గొన్నారు.

ఆలయాలకు పార్టీ రంగులు వేయడంపై ఫిర్యాదు

హుజూర్‌నగర్ (చింతలపాలెం) : చింతలపాలెం మండలంలోని రేబల్లె గ్రామంలో గల శ్రీవేంకటేశ్వరస్వామి, అయ్యప్పస్వామి ఆలయాలకు ఒక పార్టీకి సంబంధించిన రంగులు వేశారని, దీనిపై విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని చింతలపాలెంకు చెందిన జాతీయ కబడ్డీ క్రీడాకారుడు మోర్తాల నాగిరెడ్డి బుధవారం అధికారులను కోరారు. ఈమేరకు జిల్లా కలెక్టర్, దేవాదాయ శాఖ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ విషయమై ఈఓ లక్ష్మణరావు వివరణ కోరగా పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు.

మాజీ సర్పంచ్‌ల ముందస్తు అరెస్ట్

గరిడేపల్లి : పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన మాజీ సర్పంచ్‌లను బుధవారం గరిడేపల్లి మండలంలో పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మాజీ సర్పంచ్‌లు వీరంరెడ్డి శంబిరెడ్డి, కీతా రామారావు, త్రిపురం సీతారాంరెడ్డి, గాలి రామకృష్ణ, నాగిరెడ్డి, సుధీర్, భాస్కర్, అరవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు : అసెంబ్లీ ముట్టడి నిర్వహించ తలపెట్టిన మాజీ సర్పంచ్‌లను స్థానిక పోలీసులు బుధవారం ముందస్తుగా అరెస్టు చేశారు. అరెస్టయిన వారిలో మాజీ సర్పంచ్‌లు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

హుజూర్‌నగర్‌రూరల్ : పెండింగ్ బిల్లులు విడుదల చేయాలని తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని వెళ్తున్న మండలంలోని ఆయా గ్రామాల తాజా మాజీ సర్పంచ్‌లను బుధవారం పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో తాజా మాజీ సర్పంచ్‌లు అద్దంకి సైదేశ్వరరావు, గల్లా సైదులు, అన్నెం కొండారెడ్డి, షేక్ అలీపాషా, పత్తిపాటి నాగరాజు, బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

నేటి నుంచి ఆలయ వార్షికోత్సవాలు ప్రారంభం

మునగాల : మండల కేంద్రంలోని శ్రీవేంకటకనకదుర్గ దేవాలయం 13వ వార్షికోత్సవాలు గురువారం ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. శుక్రవారం శ్రీదుర్గామల్లేశ్వరి అమ్మవారి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ దేవరం వెంకటరెడ్డి బుధవారం తెలిపారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. భక్తులు, గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వెంకటరెడ్డి కోరారు.

గ్రామ అభివృద్ధి కమిటీ రద్దు

హుజూర్‌నగర్‌రూరల్ : మండలంలోని గోపాలపురంలో మంగళవారం నియమించిన గ్రామ అభివృద్ధి కమిటీని రద్దు చేసినట్లు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చెక్కెర వీరారెడ్డి బుధవారం తెలిపారు. గోపాలపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు ఎలిశెట్టి బ్రహ్మం, మాజీ సర్పంచ్ శాసనాల నాగసైదయ్య ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి పనులు జరుగుతాయని ఆయన తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

సంక్షిప్త సమాచారం

పంట ఎండి నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

మోతె : వరి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి వెంకటరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని రావిపహాడ్ గ్రామంలో ఎండిన వరి పొలాలను బుధవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. ఎండిపోయిన ప్రతి ఎకరాకు రూ.30 వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మిర్చి పంటకు క్వింటాకు రూ.25000 మద్దతు ధర కల్పించాలని కోరారు. ఆయన వెంట సీపీఎం మండల కమిటీ సభ్యులు కాంపాటి శ్రీను, సోమగాని మల్లయ్య, బత్తిని వెంకటేశం, ఎలుగు మధు చేగువీరా, ఎర్రబోయిన మల్సూర్, తదితరులు పాల్గొన్నారు.

పల్లె ప్రకృతి వనం గేట్లు తొలగించిన గుర్తుతెలియని వ్యక్తులు

మేళ్లచెరువు : మండలంలోని వెంకట్రామాపురం గ్రామంలోని పల్లె ప్రకృతి వనం గేటును బుధవారం తెల్లవారుజామున గుర్తుతెలియని వ్యక్తులు తొలగించారు. గ్రామంలోని చర్చీ కాంపౌడ్‌లో గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేశారు. అయితే ఓ వ్యక్తికి చెందిన స్థలంలో గత ప్రభుత్వం పల్లె ప్రకృతి వనం ఏర్పాటు చేయడంతో ఆవ్యక్తే గేట్లు తొలగించినట్లు స్థానికులు చెబుతున్నారు.

వృద్ధాశ్రమంలో అన్నదానం


అన్నదానం నిర్వహిస్తున్న దాతలు

మునగాల : మండలంలోని ముకుందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో బుధవారం కోదాడ పట్టణానికి చెందిన మాగి ప్రభుదాస్ జ్ఞాపకార్థం ఆయన సతీమణి శ్వేత, కుటుంబ సభ్యులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ వ్యవస్థాపకురాలు నాగిరెడ్డి విజయమ్మ, కోఆర్డినేటర్ వాచేపల్లి జ్యోతి పాల్గొన్నారు.

విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ

కోదాడ, హుజూర్‌నగర్ నియోజకవర్గాల్లోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో బుధవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు.. ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. పలువురు అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


మునగాల : తాడువాయితండాలో స్వపరిపాలన వేడుకలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


గరిడేపల్లిలోని చైతన్య స్కూల్‌లో..


గరిడేపల్లి : ఎల్‌బీనగర్ ప్రాథమిక పాఠశాలలో..


మునగాల : ముకుందాపురం ప్రాథమిక పాఠశాలలో..